నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

మంగళవారం సెప్టెంబర్ 03, 2024

ఎంజీఎంను సందర్శించిన సీఎం వ్యక్తిగత కార్యదర్శి అజిత్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యక్తిగత కార్యదర్శి అజిత్‌రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వరంగల్‌లోని ప్రభుత్వ మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్, తదితర విభాగాలను పరిశీలించిన అనంతరం ఆయన వంట గదిని పరిశీలించి, ప్రతిరోజు ఎంతమందికి భోజనం తయారీ, రోగులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఆహారం గురించి డైటీషియన్ అడిగి తెలుసుకున్నారు.



ఎంజీఎం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం, నిర్వహిస్తున్న శస్త్ర చికిత్సల గురించి సీఎం స్పెషల్ పర్సనల్ సెక్రెటరీ అడగగా, జనరల్, ఈఎన్టీ, ప్లాస్టిక్ సర్జరీలు, పాలిగ్రామ్, నీ, హిప్ రీప్లేస్మెంట్, యాంజియోగ్రామ్, పిటిసి, యూ రాలజీ, కిడ్నీ కు సంబంధించిన క్షేత చికిత్సలు చేయడం జరుగుతున్నదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళి వివరించారు. ఆసుపత్రిలో రాత్రివేళ నైట్ డ్యూటీ చేసే మహిళా డాక్టర్లకు కల్పించిన వసతి గదులను ఆయన పరిశీలించి, వారి రక్షణ కొరకు మహిళా సెక్యూరిటీ గార్డులతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవలే ఆసుపత్రికి ఇరువైపులా మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. శిథిలావస్థలో ఉన్న స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని అజిత్ రెడ్డి పరిశీలించి నర్సింగ్ విద్యార్థులకు కల్పించిన వసతి గురించి కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ విద్యార్థులకు నగరంలోని గృహ నిర్మాణ శాఖ వారి రామ్‌కి అపార్ట్మెంట్స్ లో వసతి కల్పించినటు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ఓలు మురళి, శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందండి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

క్షేత్రస్థాయిలో లోతట్టు ప్రాంతాల సందర్శన

నవతెలంగాణ-వరంగల్

ముంపు ప్రాంత బాధితులు పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందాలని బల్దియా కమి షనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలను కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో నగరంలో ముంపునకు గురి అయిన లోతట్టు ప్రాంతాలలో కమిషనర్ సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి సమ ర్థవంతంగా ఏర్పాటు చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా కమిషనర్ వీడిఓస్ కాలనీ, బాపూజీ నగర్, ఇందిరమ్మ కాలనీ, ఎన్ఎన్ నగర్, బిఎన్ నగర్, ఉర్సు ప్రభు త్వ పాఠశాల డీకే నగర్, తెలంగాణ కాలనీ, మైస య్య నగర్ ప్రాంతాలను సందర్శించారు. అనం తరం కమీషనర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతా వరణ శాఖ అంచనాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు బల్దియా ఏర్పాటు చేసిన పునరా వాస కేంద్రాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు వారికి మంచి నీటి సౌకర్యం భోజనంతో పాటు బ్లాంకెట్‌లు అందజేస్తారని, హెల్త్ క్యాంప్‌లు కూడా ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, ఇన్చార్జి ఎస్ఈ రాజయ్య, సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈ శ్రీని వాస్, డిఈ లు సంతోష్ బాబు, సారంగం, రాజ్ కుమార్, ఏఈలు హరికుమార్, మేనకా, మోజా మిల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

నవతెలంగాణ-వరంగల్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ కరీమాబాద్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్న పునరావాస కేంద్రాన్ని, ఖిలా వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని సందర్శించి పలు సూచనలు చేశారు.



ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నందున కరీమాబాద్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్న పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న పునరావాసితులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి మందులను పంపిణీ చేశారు. అదేవి ధంగా ఖిలా వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత స్థాయిలో పరిశీలించి వ్యాధిగ్రస్తుని ఆరోగ్యం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటింటి జ్వర సర్వే చేపట్టి మందులు పంపిణీ చేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంటీ లార్వల్ ఆపరేషన్, ఫైరిత్రం స్ప్రేను పరిశీలించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, సాయంత్రం ఫాగింగ్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ తోట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ విజయేంద్ర కుమార్, సూపర్వై జర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యుత్ సరఫరాలో ఎక్కడ అంతరాయాలు లేకుండా యుద్ధప్రాతిపదికన పున్నరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ అంతరాయాలు లేకుండా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత రెండ్రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు చోట్ల స్తంబాలు విరిగి పడడం, నియంత్రికలు నీటిలో మునిగి పోవడం, ఇన్సులేటర్లు దెబ్బతినడం వల్ల



విద్యుత్ సరఫరాకు అంతరాయం తీవ్రంగా ఉండగా సోమవారం వరుణ్ రెడ్డి చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి 33/11 కె వి ఉపకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ విద్యుత్ సామాగ్రి సరిపడా అందుబాటులో ఉందని, 24/7 క్షేత్ర స్థాయిలో విద్యుత్ సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉండి సేవలనందించాలని సూచించారు. వినియోగదారులకు స్వీయ నియంత్రణ ముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ మరమ్మతులు చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో నర్సంపేట డీఈఈ శ్రీధర్, ఏడీఈ లక్ష్మణ్, నెక్కొండ మండల ఏడీఈ దుర్గం మల్లేశం, చెన్నారావుపేట ఏఈ జోగానంద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కేఎంసీకి పార్థివ దేహం అప్పగింత

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని సహృదయ వృద్ధాశ్రమంలో లింగయ్య(75) అనే వృద్ధుడు సోమవారం అనారోగ్యంతో మరణించగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో లింగయ్య పార్థివదేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజీకి అప్పగించారు. ఈ సంద ర్భంగా అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ పార్థివ దేహంతో వందమంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకుంటారని, శాస్త్ర



పరిశోధనకు కూడా ఉపయోగపడుతుందన్నారు. పార్థివదేహాన్ని కాల్చడం పాతి పెట్టడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. మరణాంతరం శరీర దానం చేసి జీవితాలను ధన్యం చేసుకోవాలన్నారు. నేత్ర శరీర అవయవ దానాలు మానవళికి మహా ఉపయోగాలని అన్నారు. వివరాలకు 8790548706 గల సెల్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈసందర్భంగా లింగయ్య పార్థివదేహాన్ని వైద్య విద్యా నిమిత్తం కేఎంసీకి అప్పగించేందుకు ముందుకు వచ్చిన వృద్ధాశ్రమ నిర్వాహకులు యాకూబి, చోటుబాయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనాటమి విభాగం హెడ్ డాక్టర్ పద్మజ, సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి, ప్రణవ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, రాజమౌళి ప్రధాన కార్యదర్శి శంకర్ రావు యాదవ్, సలహాదారు రాజేంద్రప్రసాద్ కార్యవర్గ సభ్యులు అనంతుల కేదారి, శ్రీలతరెడ్డి, పద్మజ పాల్గొన్నారు.

హాస్టల్ ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో విద్యార్థులకు సేవలందిస్తున్న ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం రాజేందర్ ఐటిడిఏ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 60 మంది ఏఎన్ఎంలు ఔట్సోర్సింగ్ పద్ధతిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్లో ప్రైమరీ ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్నట్లు తెలిపారు. వీరికి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హాస్టల్లో మెడికల్ రూమ్ ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలన్నారు. యూనిఫామ్ గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. అనంతరం ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పోచం ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప రాజమణి జ్యోతి సుమలత అరుణ కల్పన సరస్వతీ ప్రియదర్శిని పాల్గొన్నారు.

ముంపు కుటుంబాలకు శాశ్వత పరిష్కారం చూపాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాబు, రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని ముంపుకు గురైన కుటుంబాలకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు, నలిగంటి రత్నమాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో నగరంలోని ముంపుకు గురైన మైసయ్య నగర్, డీకే నగర్, మల్లు స్వరాజ్య నగర్ ప్రాంతాలను పరిశీలించి, బాధిత కుటుంబాలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సింగారపు బాబు, నలిగంటి రత్నమాల మాట్లాడుతూ నాలుగు



రోజులుగా కురుస్తున్న వర్షాలకు 35వ డివిజన్ మైసయ్యనగర్ 40వ డివిజన్ డీకే నగర్, 32వ డివిజన్ మల్లు స్వరాజ్యంనగర్ తదితర ప్రాంతాలలో వర్షాల వల్ల ఇండ్లలోని సామగ్రి తడిచిందని బియ్యం, బట్టలు, బోళ్ల వర్షపు నీటిలో కొట్టుకుపోయాయని బాధితులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వరద ముంపు నివారణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే నీళ్లలో ముంచుతున్నారని విమ ర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పాలకవర్గం స్పందించి లోతట్టు ప్రాంతాలలో డ్రైన్స్, రోడ్స్, మౌలిక సదుపాయాలు కల్పించాలని ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి 50కేజీల బియ్యంతో పాటు రూ.25వేలు తక్షణసాయంగా అందించాలన్నారు. పేదల ఇండ్లకు పట్టాలిచ్చి పక్క గృహాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆరూరి కుమార్, సాంబమూర్తి, ఉదయ్, దుర్గయ్య, ప్రకాష్, భవాని, ఉదయశ్రీ, స్వాతి, వెంకటలక్ష్మి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోనారెడ్డి చెరువుకు మరమ్మత్తు చర్యలు చేపట్టాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల కేంద్రంలోని కోనారెడ్డి చెరువు కాలువ నుండి వస్తున్న వరద, దమ్మన్నపేట నుండి వస్తున్న వరదతో కోనారెడ్డి చెరువులోకి భారీగా నీళ్లు రావడంతో రెండు చోట్ల నుండి బుంగ పడిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలు సుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోనారెడ్డి చెరువును పరిశీలించి యుద్ధప్రాతిపదికన మర మ్మత్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చెరువు మరమత్తు పేరుతో కోట్ల రూపాయల దండుకొని చెరువు కట్టను నిర్వీర్యం చేశారన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం శాశ్వత పరిష్కారం కింద



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 100కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి సిఎస్ఎస్ పద్ధతి ద్వారా కట్టను నిర్మిస్థామని చెప్పారు. మినీ ట్యాంక్ బండ్‌గా సుందరీకరణ చేసి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొద్దిరోజుల క్రితం కోనాచలం కెనాల్ నుంచి కోనారెడ్డి చెరువుకు వచ్చే నీటిని సందర్శించి తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయించినట్టు తెలిపారు. రైతులు కోనారెడ్డిపేట చెరువు ఆక్రమణలకు గురైందని దానిని హైడ్రా తరహాలో వాడ్ర తీసుకుని వచ్చి దురాక్రమాలు అరికట్టే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిన్న కురిసిన అకాల వర్షాలకు చెరువు కట్ట బుంగపడడంతో భారీ వర్షం లో సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులకు సహకరించి కట్ట బుంగ పూడ్చటానికి కృషి చేసిన వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు. ఈ కట్ట పరిశీలన కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు డిఈ నాసం రాజు, ఏఈ అమర్నాథ్, రైతులు పాల్గొన్నారు.

పర్వతగిరి సొసైటీలో రైతుల పేర్లలో అక్షర దోషాలు

ఆధార్ కాకుండా ఇష్టారాజ్యంగా డాటా ఎంట్రీ

సిబ్బంది నిర్లక్ష్యంతో రుణమాఫీకి దూరంగా రైతులు

ఏఓ కార్యాలయం నుంచి బ్యాంకుకు ప్రదక్షిణలు

నవతెలంగాణ-పర్వతగిరి

సొసైటీ సిబ్బంది చేసిన నిర్లక్ష్యంతో వందలాది మంది రైతులు రుణమాఫీకి నోచుకోలేదు.. కంప్యూట ర్‌లో ఆధార్ కార్డు ప్రకారం పేరు, చిరునామా, ఇతర వివరాలు నమోదు చేయడంలో అశ్రద్ధ చేయడంతో ఇప్పుడు 'డాటా నాట్ ఫౌండ్' అని వస్తుంది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అటు మండల వ్యవ సాయ శాఖ కార్యాలయానికి, ఇటు రుణం తీసుకున్న బ్యాంకుకు పరుగులు పెడుతున్నారు. రుణమాఫీకి నోచుకోని రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని



ప్రభుత్వం తెలపడంతో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తప్పుడు సమాచారం నమోదు చేసినట్లు తెలిసింది. ఉదాహరణకు: ఇస్లావత్ తండాకు చెందిన ఓ రైతు ఇంటి పేరును ఎస్లావత్‌గా నమోదు చేశారు. ఆధార్ కార్డు ప్రకారం ఇస్లావత్ అని ఈ అక్షరంతో ఉంటే ఐ అక్షరంతో కంప్యూటర్‌లో నమోదు చేశారు. దీంతో సంబంధిత రైతుల పేర్లు గల్లంతు అయ్యాయి. 2020-23 మధ్య అనేక మంది రైతులు పర్వతగిరి పీఏసీఎస్‌లో రుణం తీసుకున్న ప్రభుత్వం కల్పించిన రుణమాఫీకి అర్హత కోల్పోయారు. అసలు పేరు మంగి అయితే మంగమ్మగా, సునీత అయితే సొనితగా పేర్లు మార్చడంతో ఇలా ఎంతో మంది రైతులకు రుణమాఫీ వర్తించకుండా పోయింది. వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని, అధికారులే గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరణ చేస్తారని ప్రభుత్వం ప్రకటించినా అది ఆచరణలో కనబడడం లేదు. విసిగి వేసారిన రైతులు కార్యాలయంలో సంప్రదించ గా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు అన్న దాతలు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ కార్డు డాటాను పరిగణనలోకి తీసుకుని తప్పుడు వివరాలు నమోదు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

జల దిగ్బంధంలో పడిగాపూర్, ఎల్బాక గ్రామాలు

తిండి లేక ముంపు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు

జంపన్నవాగు వద్ద నిరసన

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల పడిగాపూర్, ఎల్బాక గ్రామాల ప్రజలు గత మూడు రోజులు నుండి కురిసిన వర్షాల కారణంగా జలదిగ్బంధంలో నిండిపోయి తిండి లేక నిత్యావసర వస్తువులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం చింతల్ క్రాస్ జంపన్న వాగు వద్దకు వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎడతెరిపి లేని వర్షాల కారణంగా



పడిగాపూర్, ఎల్బాక గ్రామాల ప్రజల బ్రతుకులు 'ముందు నుయ్యి, వెనక గొయ్యి' మారిందన్నారు. గత మూడు నాలుగు రోజుల నుండి ముందు చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగు, వెనక మేడారం వద్ద కొంగలమడుగు రెండు మూసేశాయని, గత ఐదు రోజుల నుండి జలదిగ్బంధంలో ఉండి నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. జ్వరాలు, నొప్పులు, డెంగ్యూ టైఫాయిడ్, అంటు వ్యాధులు సీజనల్ వ్యాధుల బారిన పడి, ఇంటిలో బియ్యం ఉప్పు పప్పు కూరగాయలు నిత్యవసర సరుకులు అన్ని పొడిచి ఇటు తిండి లేక అటు ఆరోగ్యంగా లేక వైద్యం పొందలేక నానా ఇబ్బందులు పడుతున్నామని రోదించారు. ఇప్పటివరకు మమ్ముల పట్టించుకున్న నాధుడే లేడని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ఓ కలెక్టర్ సారు మా గోడును ఆలకించి మాకు వైద్యం అందించి మాకు నిత్యవసర సరుకులు కూడు బుక్కెడు బువ్వ అందించాలని కోరారు. మండలంలోని స్థానిక తాసిల్దార్ పోలీసు ఉన్నతాధి కారులకు కూడా సమాచారం ఇచ్చామని, ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క అయినా, అధికారులైన వెంటనే మా ఆకలి గోడును, మా రోగాలను నయం చేయాలని ఆదుకోవాలని కోరారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ

నవతెలంగాణ ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ఏటూరు నాగారంలో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారు ప్రశాంతత వాతావరణంలో శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని ఏఎస్పీ శివమ్‌ఉపాధ్యాయ తెలిపారు. ఏఎస్పీ కార్యాల యంలో సోమవారం సిఐ అనుముల శ్రీని వాస్, ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో యువజన సంఘాల నాయకులు , గ్రామ పెద్దలతో సమావేశం నిర్వ హించారు. సెప్టెంబర్ 7 నుండి 17 వరకు నిర్వ హించే నవరాత్రి ఉత్సవాలను గణేష్



మండపాల వద్ద ఏలాంటి అల్లర్లు గొడవలు జరగ కుండా జరుపుకోవాలని సూచించారు. గణేష్ మండ పాలు ఏర్పాటు చేసేవారు గ్రామాల వారిగా పోలీస స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. రాత్రి సమయంపది తర్వాత మైక్‌లను ఆపేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఇబ్బం దులు తలెత్తిన ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్‌కు 100కుకాల్ చేయాలన్నారు. గణేశుడి నిమజ్జనం రోజు వాహనాలకు దారి ఇవ్వాలని, డీజే సౌండ్ బాక్స్ లకు అనుమతి లేదన్నారు. వీలైతే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమా వేశంలో ఆయా గ్రామ పెద్దలు యువజన సం ఘాల నాయకులు. చిటపట రఘు, అయుబ్‌ఖాన్, గంపల శివకుమార్, వావిలాల చిన్న ఎల్లయ్య, పోలబోయిన గోపాల్, ఎల్లయ్య, రవి, గౌస్‌పాషా, కిరణ్ కుమార్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని కాటాపూర్ ప్రైవేట్ క్లినిక్‌లను, ల్యాబ్‌లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నర్సింగ్ హోమ్ తప్పనిసరి అనుమతి పొంది ఉండాలని పేర్కొన్నారు. అర్హత గల వారిని ల్యాబ్ టెక్నీషియన్‌గా నిర్మించుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీ చేసి కఠిన చర్యలు



తీసుకుంటామన్నారు. జ్వరాలకు సంబంధించి ఎలాంటి కేసులు వచ్చినా సంబంధిత పేర్చిలా వైద్యాధికారులకు సమాచారం అందించాలన్నారు. డెంగీ వచ్చినట్లు అనుమానం వస్తే అవసరమైన రాపిడ్ టెస్ట్ చేసి నిర్ధారణ కోసం ప్రభుత్వ హాస్పటల్‌కు పంపించాలని అన్నారు. రోగులను భయభ్రాంతులకు గురిచేసి అధిక ఫీజులు వసూలు చేయవద్దన్నారు. ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా ధరల పట్టిక బోర్డు ప్రదర్శించాలని తెలిపారు. అనంతరం కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి అక్కడి వైద్య సేవలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్య, జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి దుర్గారావు తదితరులు ఉన్నారు.

ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

సీపీఐ(ఎం) జిల్లా ప్రధానకార్యదర్శి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మంగపేట

ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగటి చిన్న అధ్యక్షతన పార్టీ కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్‌రెడ్డి కార్య కర్తలను ఉద్దేశించి మాట్లాడారు.



ప్రస్తుతం రాష్ట్రంలో రుణమాఫీ పథకం అర్హులైన రైతులకు అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ ఆంక్షలు లేని రుణమాఫీనీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అనేక మంది పోడు రైతులకు నేటి వరకు హక్కు పత్రాలు అందలేదని గుర్తు చేశారు. కాస్తులో ఉండి అర్హులైన ప్రతి పోడు రైతుకు పట్టాలు ఇచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆ దిశగా కార్యకర్తలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని అన్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ ప్రజల ఆదరణ చూర గొణాలనీ పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సాంబశివరావు, జిల్లా నాయకులు ప్రసాద్ ఎల్పీ ముత్యాలు, మండల నాయకులు వంగేటి వెంకట్ రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జాకారం, మదనపల్లి అడవుల్లో చిరుత పులి సంచారం

పశువుల కాపరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

అటవీ క్షేత్ర అధికారి డోలి శంకర్

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రానికి సమీపంలోని జాకారం, మదనపల్లి, ప్రేమ్ నగర్ సమీప అడవుల్లో మగ చిరుత పులి సంచరిస్తుందని పశువుల కాపర్లు రైతులు అప్రమత్తంగా ఉండాలని ములుగు అటవీ క్షేత అధికారి డోలి శంకర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మగ చిరుత పులి పాకాల అడవుల నుండి ఈ ప్రాంతానికి వచ్చినట్లు సమాచారం అందడంతో జాకారం, మదనపల్లి, ప్రేమనగర్ సమీప అడవుల్లో అటవీ శాఖ సిబ్బంది చిరుత



అడుగులను పరిశీలించామని అని తెలిపారు. లోకం చెరువు సమీపాన చిరుత సంచరించినట్లు అడుగులను గుర్తించామని చుట్టుపక్కల ప్రాంతాల పశువుల కాపరులు రైతులు అప్రమత్తంగా తిరగాలని ఆయన తెలిపారు. ఒకవేళ చిరుత పులి కనిపించినట్లయితే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఫోన్ నెంబర్ ఎఫ్ఆర్ఓ 73826 19115, 98493 58923, ఎఫ్ఎస్ఓ 73826 19151, ఎఫ్బిఓ 96424 21300 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

మంచి నీటి చేతి పంపుల ఏర్పాటు

నవతెలంగాణ-వాజేడు

మారుమూల గ్రామాల్లో మంచి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామాలను గుర్తించి బాల వికాస స్వచ్ఛంద సంస్థ, కాఫేడ్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం వాజేడు మండలం ఘణపురం, కొప్పుసూరు, మాస్ కాలనీ గ్రామాలలో బోర్ వేల్ వేసి చేతి పంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలవికాస కోఆర్డినేటర్ ప్రశాంత్ మాట్లాడుతూ కెనడా దేశం లోని పేరన్ వుడ్



పాఠశాల విద్యార్థుల సహకారంతో ఈ బోర్‌వేల్ వేయడం జరిగిందని తెలిపారు. తమ గ్రామానికి చేతి పంపు ఏర్పాటు చేసిన కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ, బాల వికాస స్వచ్ఛంద సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ పాల్గొన్నారు.

చిట్ ఫండ్ వ్యాపారంలో మోసం చేశారంటూ

దంపతుల ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో లహరి చిట్ ఫండ్ ముందు తోట నరేందర్, లావణ్య అనే దంపతులు సోమవారం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. లహరి చిట్ ఫండ్ యాజమాని నూనె బిక్షపతి తోట నరేందర్‌కు స్వయాన మేనమామ కావడంతో ఇద్దరు కలిసి గత ఏడు సంవత్సరాలుగా చిట్ ఫండ్స్ వ్యాపారం చేసేవారమని నరేందర్ తెలిపారు. గత సంవత్సరం క్రితం వ్యాపారంలో ఇరువురి మధ్య విభేదాలు రావడంతో తనకు రావలసిన డబ్బులు ఇవ్వడం



లేదని, ఎన్నిసార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసుకుందామని పిలిస్తే రావడం లేదని, పోలీస్ స్టేషన్ కి వెళ్ళిన రావడంలేదని తెలిపారు. నాకు బిక్షపతి దగ్గర రావాలిసిన 95లక్షల రూపాయలతో పాటు రెండు ఫ్లాట్లు (ఇంటి స్థలాలు) ఇవ్వడం లేదంటు దంపతులు రోదనలతో తెలిపారు. అటువైపు వెళ్లే బాటసారులు దంపతుల ఆత్మహత్య యత్నాన్ని అడ్డుకొని పోలీసులకు సామాచారం అందించారు. ఎస్ఐ వెంకటేశ్వరరావు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించినా దంపతులను పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తామన్న పోలీసులు దంపతులకు హామీ ఇచ్చినట్టు తెలిసింది.

పొంగి పొర్లిన వాగులు, కుంటలు

బంధాల రైతుల 14 మేకలు మతి

వేల ఎకరాల్లో పంట నష్టం..

ఆదుకోవాలని ఆదివాసి రైతులు వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి

ఏజెన్సీలో విస్తారంగా కురిసిన వర్షాలకు తాడ్వాయి మండలంలో వాగులు, గొర్రెలు, చెరువులు ఉగ్రరూపం దాల్చాయి. చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగు, కొంగల మడుగు ఉగ్రరూపం దాల్చింది. దీంతో ఎల్బాక, పడిగాపూర్ గ్రామాలు ఐదు రోజుల నుండి జలదిగ్బంధంలో ఉండి పోయాయి. బంధాల ఏజెన్సీలో నాలి నర్సయ్య 6 మేకలు, నాలి నడిపి నర సయ్య 8 మేకలు మొత్తం సుమారు లక్ష యాభై వేల విలువచేసే 14 మేకలు మతి చెందాయి. వేల ఎకరాల



పొలాలు నీట మునిగి మునిగిపోయాయి. ప్రభుత్వం, కారులు వెంటనే స్పందించి సర్వే నిర్వహించి భూములు పశువులు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రజలు, రైతులు కోరుకుంటున్నారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ భద్రు నాయక్ మృతి

● నివాళులర్పించిన సీపీఐ (ఎం) నాయకులు



నవతెలంగాణ-సుబేదారి

దళిత గిరిజన బహుజన పోరాట నాయకుడు ప్రొఫెసర్ భద్రు నాయక్ సోమవారం ఉదయం 8 గంటలకు హన్మకొండ, ప్రకాశ్ రెడ్డి పేటలో మతి చెందారు. ప్రొఫెసర్ భద్రు నాయక్ భౌతిక కాయనికి సిపిఎం నాయకులు నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ గుగులోత్ భద్రునాయక్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా సేవలందించి రిటైర్డ్ అయ్యారు. సీపీఐ (ఎం) నాయకులు బొట్ల చక్రపాణి మాట్లాడుతూ వీరు సామాజిక ఉద్యమాలను ఎంతో ప్రోత్సాహించేవారని, జాతి ఉద్యమాలు, అణిచి వేతపై ఉద్యమాలు ఎన్నో ఎన్నెన్నో చేశారు. దళిత గిరిజన బహుజన వర్గాల కోసం పోరాడారు. బంజారా జాతి ఒక ఆణిముత్యంన్ని కోల్పోయిందని వీరి సేవలు చిరస్థాయిలో నిలిచి పోతాయన్నారు. కార్యక్రమంలో చుక్కన్న, సారంపల్లి వాసుదేవరెడ్డి, గాదె ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ భద్రు నాయక్ భౌతికకాయనికి నంగారాభేరి రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు బానోత్ సునీల్ నాయక్ నివాళులు అర్పించారు.

నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

● శాయంపేట సీఐ పి.రంజిత్ రావు



నవతెలంగాణ-శాయంపేట

పోలీసులు సూచించిన నియమ నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని శాయంపేట సర్కిల్ సీఐ పి.రంజిత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ నవరాత్రి నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తుగా పోలీసులు అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ https:/policeportal.tspolice.gov.in ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సంబంధిత స్టేషన్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. మండపాల్లో ఏదైనా అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే డయల్ 100 కు కాల్ చేయాలని, పోలీసులకు సమాచారం అందించాలని సిఐ తెలిపారు.

ముగిసిన జిల్లా స్థాయి చదరంగ పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో హనుమకొండ లోని తిరుమల తిరుపతి దేవస్థానం నందు అండర్ 11 చదరంగా క్రీడా పోటీలు ఘనంగా ముగిసాయి ఇందులో ప్రతిభ కనబరిచిన బాలురు నుండి నలుగురు బాలికలు ఉండే నలుగురు సెప్టెంబర్ లో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారు కార్యక్రమంలో ఆర్బిటర్స్ ప్రేమ్ సాగర్ శ్రీనివాస్ వైశాలి ఓ అశోక్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న స్నేహితునికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-ఆత్మకూర్

చిన్న నాడు కలిసి చదువుకున్న తోటి మిత్రుడికి ఆపద వచ్చిందంటే బాసటగా నిలిచి మేమున్నామంటూ మిత్రునికి భరోసా ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని పెంచికలపేటకు చెందిన అన్న రవికుమార్ మెదడులో రక్తంగడ్డకట్టి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న 1990-91 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు రవికుమార్‌ను పరామర్శించి రూ.52,500లు ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఆర్థికంగా చితికి పోయి ఉన్న కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. రవికుమార్ మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : అనారోగ్యంతో ఉన్న మిత్రునికి ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్న సంఘటన దామెర మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. దామెర గ్రామానికి చెందిన కదం రవి గత కొంతకాలంగా బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బుతో బాధపడుతున్న విషయాన్ని తనతోపాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన స్నేహితురాలు ప్రియా ప్రసన్నకుమార్ విషయం తెలుసుకొని హైదరాబాదు నుండి దామెరకు వచ్చి రవి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రూ.20వేలఆర్థిక సహాయం అందించారు.

గట్లకానిపర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానీపర్తి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 2004-05లో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత సోమవారం ఒకే వేదికగా కలుసుకొని అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో చదువుకున్న రోజులలో చిన్ననాటి మధుర స్మృతులను, జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన గురువులు సాంబరెడ్డి, కుమారస్వామి, వేణుగోపాల్, రాజయ్య, సంధ్యారాణి, సురేఖ, శారదలను పూలమాలలు, శాలువ, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బొమ్మకంటి రాజేందర్, రతన్ కుమార్, కుసుమ నాగరాజు, రమేష్, సుమన్, గణేష్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

22 ఫీట్లకు చేరిన చలివాగు ప్రాజెక్ట్ నీటిమట్టం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చలివాగు ప్రాజెక్టులోకి సమృద్ధిగా నీరు చేరి 22 ఫీట్ల నీటిమట్టానికి చేరుకొని అలుగు పోస్తోంది. మండల పరిధిలోని 24 గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండిపోయి జలకళను సంతరించుకున్నాయి. చలివాగు ప్రాజెక్టును సోమవారం నీటిపారుదల శాఖ ఏఈ అమత్ సందర్శించి పరిశీలించారు. ప్రాజెక్టులో నీటి మట్టం అధికంగా ఉండడంతో మత్స్య కార్మికులు చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలకు ఉపశమనం కలిగింది.

పునరావాస కేంద్రాలకు తరలింపు

నవతెలంగాణ-ఐనవోలు



గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశానుసారం మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ సూచనల మేరకు ఒంటి మామిడిపల్లి గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించి నష్టం జరిగిన కుటుంబాలను పునరావస కేంద్రాలకు కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు గిర్క రాజు, సెక్రెటరీ వేణుగోపాల్ ,గ్రామ సిబ్బంది, గ్రామ నాయకులు పంపించడం జరిగింది.

మట్టి గణపతులను పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షించుకుందాం

● తయారీ యాజమాన్యాన్ని అభినందించిన ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మట్టిగణపతులను తయారు చేసి, పూజించాలని జీఎస్‌కె ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వారిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభినందించారు. హనుమకొండ అంబేద్కర్ సెంటర్ ఎల్ఐసి భవనం పక్కన ఏర్పాటు చేసిన మట్టి గణనాథుల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. 10ఏళ్లుగా గ్రామీణ మహిళలకు ఉపాధికల్పిస్తూ మట్టి గణనాథులను తయారు చేసి పర్యావరణ రక్షించడంలో ముందుకు వచ్చిన ముల్కనూర్ వాస్తవ్యులు గొట్టే శివను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. మట్టి గణనాథునికి ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.

9న గ్రేటర్ వరంగల్‌లో ముఖ్యమంత్రి పర్యటన

● అభివృద్ధి పనులపై సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి సమీక్ష



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర ప్రతిపాదిత అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి సమీక్షించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 9న జిల్లా పర్యటన లో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న కాళోజీ కళాక్షేత్రం, ఇన్నర్‌రింగ్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, వరంగల్ బస్టాండ్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, స్మార్ట్ సిటీ, ఎయిర్పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రతిపాదిత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, ఆక్సిజన్ పార్క్, వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతిపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీవాకడేలతో పాటు కుడా, మున్సిపల్, ఆర్అండ్‌బీ, సాగునీటి పారుదల, రెవెన్యూ, తదితరశాఖల అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా రెండు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జిల్లాల్లో చేపట్టిన, చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా ? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, నర్సంపేట ఆర్డీవోలు వెంకటేష్, కృష్ణవేణి, ఆర్అండ్‌బీ ఈఈ సురేష్‌బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా కాజేసిన రైతుల సొమ్మును చెల్లించాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



అక్రమంగా స్వాహా చేసిన రైతుల సొమ్మును మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు తిరిగి చెల్లించాలని సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విశాల సహకార సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోలి రాజేశ్వరరావు చైర్మన్‌గా ఉన్నప్పుడు రూ.1,95,11,375లు అవినీతి జరిగినట్లు తెలిపారు. అందులో రాజేశ్వరరావు సొంతంగా రూ.7,54,501లు, సీఈఓ వినయ్ రూ.32,41,223 లు ఇద్దరు కలిసి వాడుకున్నారని, అలాగే ఇద్దరు కలిసి రూ.1,45,56,850లు అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. అలాగే మాజీ సీఈఓ వినయ్ గోదాం కీపర్ నవీన్ కలిసి రూ.9,58,808లు వాడుకున్నారన్నారు. ఈ అవినీతిపై 51జీవో ప్రకారం విచారణ జరిపి అవినీతికి పాల్పడినట్లు అధికారులు తేల్చారన్నారు. వారందరికీ నోటీసులుఇచ్చి వారి ఆస్తులను సొసైటీకి అటాచ్ చేసినట్లు తెలిపారు. గోదాం కీపర్ నవీన్ రూ.10లక్షలు చెల్లించాడని, గోలి రాజేశ్వరరావు, వినయ్‌లు ఆస్తులు వేలం కాకుండా, డబ్బులు కట్టకుండా కోర్టు నుండి నుండి స్టే తెచ్చుకున్నారన్నారు. దీంతో కోర్టు గోలి రాజేశ్వరరావును మొదటి విడతగా రూ.35 లక్షలు 2024లో చెల్లించాలని ఆర్డర్ వేసిందన్నారు. కానీ రూ.9 లక్షలు మాత్రమే చెల్లించడంతో ఆస్తులు వేలం కాకుండా కోర్టు స్టే ఇచ్చింది. 2024 జూలై వరకు మిగతా మొత్తం కట్టకపోవడంతో గోలి రాజేశ్వరరావు వేసిన పిటిషన్లన్నీ కొట్టివేసిందని నియమ నిబంధనల ప్రకారం ఆయనకు సొసైటీ ద్వారా నోటీసులు ఇచ్చి డబ్బులను రికవరీ చేస్తామని స్పష్టంచేశారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ మునిగడప శేషగిరి, పాలకవర్గం కాగితాల శ్రీనివాస్, సమ్మయ్య, నాగిళ్ల కష్ణమూర్తి, ముప్పుమహేందర్, బరీదుల రాజిరెడ్డి, లోకిని సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

కుడా పరిధిలో విలీనానికి 8 గ్రామాల్లో గ్రామసభలు



నవతెలంగాణ-శాయంపేట

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలను విలీనం చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. కుడా పరిధిలో హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాలోని 19 మండలాల్లో 121 గ్రామాలు ఉన్నాయి. హుస్నాబాద్, పరకాల, భూపాలపల్లి, వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో 33 గ్రామాలను కూడా పరిధిలో విలీనం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కుడా పరిధిలో విలీనం చేయడానికి గ్రామస్తులు నుండి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయడానికి గ్రామసభలు నిర్వహించాలని జిల్లాకలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

డిపిఓ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని శాయంపేట, పెద్దకోడెపాక, పత్తిపాక, హుస్సేన్‌పల్లి, మైలారం, తహరాపూర్, కొత్తగట్టు సింగారం, గట్లకానిపర్తి గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. గ్రామస్తుల నుండి అభిప్రాయ సేకరణ తీసుకున్నారు.

శాయంపేట గ్రామంలో జరిగిన గ్రామసభను వాయిదావేసినట్లు పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, మండల రెవెన్యూ గిర్దావర్ శరత్ కుమార్ తెలిపారు. తిరిగి నిర్వహించే గ్రామసభ తేదీని అతిత్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ గ్రామ సభలో గ్రామస్తులు జిన్న ప్రతాప్ సేనారెడ్డి, చింతల రవిపాల్, నాగులగాని వీరన్న, బాసాని మార్కండేయ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం వైఎస్ఆర్ వర్ధంతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతినికాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లిస్వర్ణలు ఆయన చిత్రపటా నికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి, ఉచిత కరెంట్‌పై తొలి సంతకం, రైతులకు రుణాలు మాఫీ. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సాయంతో తన కార్యక్రమాలను ప్రారంభించి ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి ఉన్నత విద్యకు దగ్గర చేసిన మహానేత అన్నారు. దాదాపు 30లక్షల మందికి ఇండ్ల పట్టాలు,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చిన నేత అని వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు పెంపు, మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చి వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి జలయజ్ఞం ద్వారా వ్యవసాయానికి నీళ్ల అందించిన ఘనత వై ఎస్ఆర్ అని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భౌతికంగా దూరమైనా ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, రహీమున్నీసా బేగం, వీసం సురేందర్‌రెడ్డి, చల్లా అమరేందర్ రెడ్డి మారుపాటి వంశి రెడ్డి, బంక సరళ, కూర వెంకట్, బినీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డిలు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో...

వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా 55వ డివిజన్ భీమారంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బూర సారంగపాణిగౌడ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం ప్ర జా శ్రేయస్సు కొరకు పాటుపడే మహోన్నతమైన వ్యక్తి నేడు మన మధ్యలేకున్నా ఆయన జ్ఞాప కాలు ఆయన చేసిన పథకాలు ప్రజల గుండెల్లో చిర స్మరణీయంగా ఉన్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ముచ్చ వెంకటస్వామి, డిఆర్‌డిఏ మాజీ డైరెక్టర్ గజాల గోవర్ధన్, 55 వ డివిజన్ జనరల్ సెక్రటరీ సంఘాల పరమేష్, చిట్టిబాబు, వీనస్, జాన్సన్, సందీప్ పాల్గొన్నారు.

పరకాల : ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి 15వవర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు భాస్కర్ మాట్లాడుతూ జనం గుండె ల్లో శాశ్వతంగా నిలిచిపోయిన జననేత వైఎస్ఆర్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ,వారి ఆశయాలకు అనుగుణంగా యువత రాజకీయాలకు వచ్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ శ్రీనివాస్, మడికొండ శీను, చంద్రమౌళి, కౌన్సిలర్ మడికొండ సంపత్, పూజారి సాంబయ్య, జెమిని, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్యసేవలు అందించారని, 108 అంబులెన్స్ ఏర్పాటు చేసి క్షతగాత్రుల ప్రాణాలను కాపాడారని గుర్తు చేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైఎస్ఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు చింతల రవిపాల్, మారపల్లి కట్టయ్య, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, ప్రపంచ రెడ్డి, వీరన్న, బిక్షపతి, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

ఆత్మకూరు : దివంగత సీఎం వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయకత్వంలోని టిడిపిని మట్టి కరిపించి కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత వైయస్కే దక్కిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషిచేసిన మహానేతగా ఆయన అభివర్ణించారు. వైఎస్ సంక్షేమ పథకాలు అన్ని ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు పరికరాల వాసు,బరుపట్ల కిరీటి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరిరాజు, గ్రామపార్టీ అధ్యక్షులు బయ్య కుమార్ స్వామి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా, మాజీ సర్పంచ్ నాగెళ్లి సామెల్, బీసీ సెల్ జిల్లా కరీంనగర్ చిమ్మని దేవరాజ్, యువజన కాంగ్రెస్ నేత తనుగుల సందీప్, దుగ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు బలిదానాలు మరువలేనివి



నవతెలంగాణ-పరకాల

అమరవీరుల త్యాగాలు బలిదానాలు మరువలేని అని వయోవృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు రేపాల నరసింహులు అన్నారు. సోమవారం నిజాం నిరంకుశ పాలనకు వ్య తిరేకంగా 1947 సెప్టెంబరు 2 న పరకాలలో అమరవీరుల సంస్మరణ దినం ను పురస్కరించుకొని స్వాతంత్ర్య సమర యోధుల వారసుల సంఘం, వయోవృద్ధుల సంక్షేమ సంఘం, అమరజీవి కట్టంగూరి నరసింహరెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పిస్తూ అమరుల త్యాగాలను నేటి యువత మరువకుండా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాట ఫలితంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం జరిగిందని అందులో అసువులు బాసిన పోరాట యోధులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అసువులుబాసిన పోరాటయోధుల త్యాగాలను, బలిదానాలను వృథాకాకుండా భావితరాల యువతకు ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, సమ్మయ్య, సు ధాకర్, రామదాసు, సారంగపాణి, రాఘవరెడ్డి, సాంబక్క, మల్లికాంబ, రాజయ్య పాల్గొన్నారు.

పోరాట యోధులకు ఘన నివాళి

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన పోరాట యోధులకు సెప్టెంబర్ 2న పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక అమరవీరుల మైదానంలో అమరవీరుల శిలాఫలకానికి శివాజీ యువనేత గౌరవ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్ ఆర్ పి జయంతి లాల్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హేమంత్, కాసీం, ఉమామహేశ్వర్, అఖిల్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-దామెర

మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ గ్రామ ప్రజలను కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో గ్రామంలో బ్లీజింగ్ పౌడర్ చల్లమని నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్‌బాల్స్‌వేసి మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించామని, బావుల్లో క్లోరినేషన్ పూర్తి చేసినట్లు వివరించారు. ఇటీవల వర్షాలు పడుతున్న నేపథ్యంలో మరో మూడురోజులు వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-నయీంనగర్

వడ్డేపల్లిలోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం నకు గాను వివిధ సబ్జెక్టుల్లో అతిథి ఆధ్యాపక నియామకానికి నేడు మంగళవారం ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు. కామర్స్-1, మైక్రో బయాలజీ -2, మ్యాథమెటిక్స్-2, బిబిఏ రిటైల్ ఆపరేషన్స్-1లో గల ఖాళీలు ఉన్నాయని ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు ఉదయం 10 గంటల లోపు వచ్చి, సంబంధిత జిరాక్స్ సర్టిఫికెట్లతో దరఖాస్తులు అందజేయాలన్నారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం మార్కులతో పాటు నెట్/ స్లేట్/పీహెచ్‌డీ అర్హత కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని వీరు లభించనప్పుడు మాత్రమే పీజీమార్కుల శాతం పరిగణలోనికి తీసుకుంటామని, అనుభవం, అర్హతలను ఆధారంగా ప్రాధాన్యత ఇస్తామన్నారు.

ఘనంగా భార్గవ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ప్రాంతానికి చెందిన గుల్లపల్లి భార్గవ్ 34వ జన్మదినం సందర్భంగా ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా ఈ సంవత్సరం వేయి స్తంభాల గుడి, హనుమకొండ బస్ స్టాండ్, శ్రీదేవి ఏషియన్ మాల్ సాయిబాబా టెంపుల్, వరంగల్ రైల్వేస్టేషన్‌లో 200మందికి భోజనం, నిరుపేద కుటుంబానికి చెందిన వారికి దుస్తులను అందించడంతో పాటు స్మశానంలో ఉండే కాటికాపరి కుటుంబానికి బియ్యం బస్తా అందించిన ట్లు తెలిపారు.

'రాష్ట్రీయ పోషణ్ మాహ్' విజయవంతం చేయాలి

● జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ సెప్టెంబర్ మాసం మొత్తం చేపట్టే రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, సీడీపీఓలకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేది నుంచి 30వరకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోషణ్ మాహ్ ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. 3 నుంచి 30 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, ఇందులో భాగంగా అంగన్వాడీ చిన్నారుల బరువు, ఎత్తు కొలతల నివేదికను వారంలోగా అందించాలని, చిన్నారులచే కథలు చెప్పుట, 0-5 ఏళ్ల పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కే బందాలు గుర్తించాలని, ఆ పూర్తి నివేదికను 28వ తేదీ వరకు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కే లు, పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి, ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని వివరించారు. అనంతరం రాష్ట్రీయ పోషణ్ మాహ్ గోడ పత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డీఈవో రాము, డిఐఓ స్వర్ణలత, డిఎఒ రామారావు నాయక్, డిసిఎస్ఓ సరస్వతి, ఏఈ ఇంజనీర్ చామంతి, సిడిపిఓలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం సెప్టెంబర్ 03, 2024 | www.navatelangana.com



ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాయిరత్న, ఆర్ఆర్ డయాగ్నస్టిక్స్, ప్రధాన్ హాస్పిటల్, సూర్యా హాస్పిటల్, తిరుమల మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్, బీపీ క్లినిక్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా వంటి కేసులు నమోదైతే సమాచారం జిల్లా వైద్య శాఖ కార్యాలయానికి అందించాలన్నారు. రక్త పరీక్షలు ఫీజుల వివరాలను డాక్టర్ల లిస్టును స్థానిక భాషలో దవఖాన బోర్డుపై ప్రదర్శించాలన్నారు. లేకపోతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ డాక్టర్లు, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే వైద్యులు విధుల సమయాల్లో ప్రైవేటుగా ప్రాక్టీస్ చేయరాదన్నారు. కొందరు వైద్యులు ప్రైవేట్ గా ప్రాక్టీస్ చేస్తున్నట్లు తను దృష్టికి వచ్చిందని మరోసారి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతి లేకుండా నడిచే ప్రైవేట్ ఆసుపత్రుల యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, మాస్ మీడియా అధికారి శ్రీదేవి, డిడి ఎం.మధు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి

జాతీయ బీసీ సంఘం ఇన్‌ఛార్జ్ విజయగిరి సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

వర్కింగ్ జర్నలిస్టులదరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం ఇన్‌ఛార్జ్ విజయగిరి సమ్మయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల పాలనలో జర్నలిస్టులను విస్మరించిందన్నారు. ప్రజా పాలన చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. అయినా బిఆర్ఎస్ పట్టించుకోలేదన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకపోవడంలో వారి పాత్ర కీలకమని, అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి రూ.వెయ్యి కోట్లు, అర్హులైన జర్నలిస్టులకు హెల్త్, అక్రిడేషన్ కార్డులు, ప్రమాద బీమా అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి




నవతెలంగాణ-చిట్యాల:

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్లో ఉంటున్నటువంటి విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. ప్రధానంగా పాఠశాలకి వెళ్లడానికి రోడ్డు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిపేర్కొన్నారు. వెంటనే రోడ్డు వేయించాలని అధికారులను కోరారు. హాస్టళ్లఓ బోరు చెడిపోవడంతో వాటర్ సరిగ్గా రావడంలేదని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. వెంటనే మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ విద్యార్థులచే నిరసన తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్ కు వెళ్లి రోడ్డును ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా పవిత్రం శ్రీనివాస్ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కాటారం గ్రామా నికి చెందిన పవిత్రం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్య మహాసభ కమిటీ కన్వీనర్ వంగేటి అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం భూపాలపల్లి వాసవి మాత దేవాలయంలో జరిగిన ఎన్నికలలో జిల్లా అధ్యక్ష పదవికి పవిత్రం శ్రీనివాస్, మహదేవపూర్ నుండి శివరాత్రి ప్రదీప్ కుమార్ నామినేషన్ దాఖలు చేయగా శివరాత్రి ప్రదీప్ కుమార్ నామినేషన్ పరిశీలనలో తిరస్కరణకు గురి కాగా అధ్యక్షుడి గా పవిత్రం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ కన్వీనర్ వంగేటి అశోక్ కుమార్ సోమవారం నుండి నూతన అధ్యక్షుడిగా పవిత్రం శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టినట్లు ప్రకటించారు. పూర్తిస్థాయి కార్యవర్గాన్ని త్వరలోనే అన్ని మండలాలకు ప్రాతినిధ్యం వహించేలా విస్తరించాలన్నారు. అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ వైశ్య సోదరుల ఆకాంక్షల మేరకు సంఘం అభివృద్ధికి పనిచేస్తానని పోటీకి సహకరించిన జిల్లాలోని వైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు శిరుప అనిల్, మహాసభ జిల్లా అధ్యక్షులు ఐతు రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పవిత్రం శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల కాటారం మండల ఆర్యవైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని మండల శాఖ అధ్యక్షులు, వైశ్య సంఘాల నాయకులు నూతన అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్‌ను పూలమాలవేసి, బోకెలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు సోమ శాంత కుమార్, మడూరి ముక్తేశ్వర్, అనంతుల శ్రీనివాస్ టముటాల రవీందర్, బచ్చు ప్రకాష్, మద్య నవీన్ కుమార్, మద్ది సూర్యనారాయణ, కలికోట దేవేందర్, కలికోట వరప్రసాద్, సిరిపురం శ్రీమాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలం పలిమెల మండలంలోని పంకెన గ్రామం లో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పలిమెల ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సీసీ కెమెరాలు ఏర్పాటు కార్యక్రమం ప్రారంభంభించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ తమాషా రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారం తో త్వరలో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, ఈ కార్యక్రమానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు జరగకుండా నిరోధించడానికి సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సివిల్ టి ఎస్ ఎస్ పి సిబ్బంది పాల్గొన్నారు.

ఏరియా బొగ్గు ఉత్పత్తి 67 శాతం.. రవాణ 68 శాతం..

నెలవారి సమావేశంలో వెల్లడించిన జీఎం

నవతెలంగాణ -కోల్ బెల్ట్:



భూపాలపల్లి ఏరియా ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం2,61, 700 టన్నులకు గాను 1,74,641 టన్నులతో 67 శాతం, రవాణా లక్ష్యం2,61,700 టన్నులకు గాను 1,77,720 టన్నులతో 68 శాతం గణాంకాలు నమోదు చేసిందని ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ వెల్లడించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరియా లో ఆయా గనులకు కేటాయించిన లక్ష్యాలలో కేటికే వన్ 72 శాతం, కేటికే -5 84శాతం, కేటికే-6 68 శాతం, కేటీకే -8 74శాతం, కేటీకే-8(యూజీ) 75 వాతం, కేటీకే ఓసి- 2 92శాతం, కేటికే ఓసి -3 52 శాతం ఉత్పత్తి సాధించాయని వివరించారు. ఉత్పత్తిలో వెనుకబాటుకు గల కారణాలను అధిగమించి ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎస్.జ్యోతి, డీజీఎం (ఫైనాన్స్) సిజె. సురేఖ, పర్సనల్ మేనేజర్ మారుతి, డివై పీఎం గుండురాజు, సీనియర్ పిఓ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 17 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించేందుకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డీవో మంగిలాల్, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. సోమవారం మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతిని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ముంపు ప్రాంతమైన పుసుకుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నదని, గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను, ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాలలో వర్షం కురిస్తే గోదావరి ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంటుందని, ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని తనకు తెలియా పరచాలన్నారు. గోదావరిలోకి స్నానాలు



ఆచరించేందుకు భక్తులను అనుమతించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రాథోడ్ ప్రహ్లాద్, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ సూర్య ప్రకాష్, మహాదేవపూర్ సిఐ రామచంద్రా రావు కాలేశ్వరం ఎస్సైచక్రపాణి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిడబ్ల్యుసి సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి



అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

గణపతి నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహణపై పోలిస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, మున్సిపాలిటీ, మత్స్యశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. గణపతి నిమజ్జనం జరిగే చెరువులు, వాగులు, గోదావరి నది వద్ద పోలిస్ శాఖ తరుపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. అవసరం మేరకు తాత్కాలిక సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. మత్స్య శాఖ ద్వారా గజ ఈత గాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా గణపతి మండపాలకు విద్యుత్ అనుమతులు జారీ చేయాలని, విద్యుత్ తీగలు కింద, విద్యుత్ స్తంభాలు ప్రక్కన మండపాలను ఏర్పాటు చేయకుండా నియంత్రణ చేయాలన్నారు. రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామ స్థాయిలో ప్రజలకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కాళేశ్వరం గోదావరి వద్ద వినాయక ప్రతిమలు నిమజ్జనం జరిగే చోట క్రేన్ లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలన్నారు. మండపాల నిర్వాహకులకు నిమజ్జన ప్రక్రియపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రజలు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మండపాల వద్ద ప్లాస్టిక్ వినియోగించకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యర్తాలు వేసేందుకు తప్పని సరిగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈసమావేశంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, మత్స్య శాఖ అధికారి అవినాష్, అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఆర్డీవో మంగిలాల్, డిఎస్పీలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

వీడని ముసురు..ఉప్పొంగిన వాగులు వంకలు..

నిలిచిన బొగ్గు ఉత్పత్తి.. నేలమట్టమైన ఇండ్లు..

నవతెలంగాణ-మల్హర్ రావు.

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడుగా కరీంనగర్ ఎల్ఎండి మిడ్ మానేరు డ్యామ్ నీరు విడుదల చేయడం ద్వారా మానేరుతోపాటు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ముసురు వీడకుండా కురవడంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. ప్రజలు ఇంటి నుంచి అడుగు బయటకు పెట్టలేని పరిస్థితి. మండలంలోని తాడిచెర్ల, కుంభంపల్లి, కొయ్యూర్,మల్లారం, వల్లెంకుంట గ్రామాల్లో మానేరు పరివాహక ప్రాంతాల్లో పొలాలు, అంతర్గత రోడ్లు ధ్వంసమయ్యాయి. తాడిచెర్ల గ్రామానికి చెందిన దేవర రాజనర్సు ఇంటితోపాటు పలువురు ఇండ్లు, ఇంటి గోడలు నెలమట్టమయ్యాయి. చెరువులు, కుంటలు, బొగ్గులవాగు, కాపురం, అరేవాగు, మానేరు తదితర జలాశయాలు నిండుకుండలా దర్శనమిచ్చాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తాడిచెర్ల ఓసిపి బ్లాక్-11లో బొగ్గు ఉత్పత్తి అంతరాయం కలిగి 12 వేల టన్నుల



బొగ్గు, 2.40 లక్షల మట్టి తవ్వకాలకు ఆటంకం కలిగినట్లుగా అధికారులు తెలిపారు. మానేరు ముంపునకు ట్రాన్స్‌ఫార్మర్‌లు, రైతుల మోటార్లు దెబ్బతిన్నాయి. ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు..

యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా మహాముత్తారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. మహా ముత్తారం మండలంలో మీనాజీపేట గ్రామం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబులు ఏర్పాటుచేసిన ప్యానెల్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించేందుకు మండలంలోని ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని నాయకులు కోరారు. మంథని నియోజకవర్గం లోనే మహా ముత్తారం మండలం సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని తెలిపారు.

ప్రతిరోజు సామూహిక జనగణమన కార్యక్రమం నిర్వహించాలి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో ప్రతిరోజు సామూహిక జనగణమన కార్యక్రమం నిర్వహించాలని గణపురం ఎస్సై రేఖ అశోక్ కుమార్ కు బిజెపి, బిజెవైఎం నాయకులు సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన స్థానిక ఎస్సై త్వరలోనే వర్తక సంఘం వారితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ ని ముఖ్య అతిథిగా పిలిచి తప్పక సామూహిక జనగణమన కార్యక్రమం నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాదాసు మొగిలి, బీజేవైఎం మండల నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్ రావు



మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థి తుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిలు ఇప్పిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని వళ్లెంకుంట గ్రామానికి చెందిన గడ్డం హర్షన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకపోయారు.వెంటనే దుద్దిళ్ల స్పందించి వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఇందుకు బాధితురాలు కుటుంబం మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ- మహదేవ్‌పూర్

తెలంగాణ మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తి సోమవారం 11.110 మీటర్లకు చేరుకోగా మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ కి 6,79, వేల తొమ్మిది వందల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 6, 42, వేల 2 37 నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో పదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవాహం కొనసాగుతుంది. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించి అధికారులను అప్రమత్తం చేశారు.

28 ఫీట్లకు చేరిన గణప సముద్రం చెరువు నీటిమట్టం

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువు నీటిమట్టం సోమవారం నాటికి 28 ఫీట్లకు చేరుకుంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి పలు చెరువులు, కుంటలు మత్తడి పడుతుండడంతో ఆనీటి ప్రవాహం మొత్తం గణపసముద్రం చెరువులోకి చేరుతుంది. ఈక్రమంలో గణపసముద్రం చెరువు 30 ఫీట్లకు నీరు చేరితే మత్తడి పడుతుంది.

సామాన్యుడి వలె క్యూ లైన్ లో లైసెన్స్ రెన్యూవల్ చేసుకున్న జడ్జీ

నవతెలంగాణ-గణపురం:



మండలంలోని చెల్పూర్ రోడ్డు రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం భూపాలపల్లి జడ్జి పి.నారాయణ బాబు సామాన్యుడు వలె క్యూ లైన్ లో నిలుచొని తన లైసెన్స్ రెన్యూవల్ చేసుకున్నాడు. జడ్జిని చూసిన పలువురు హర్షం వ్యక్తం చేశారు ఓ సాధారణ వ్యక్తి వలె తన లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవడం పట్ల పలువురు జిల్లా జడ్జిని అభినందించారు.

కంప్యూటర్ సైన్స్ అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో కంప్యూటర్ సైన్స్‌లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 4వ తేదీ సాయంత్రం లోపు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు రెండు జతలు కళాశాలలో సమర్పించాలని, అదనపు అర్హతలు నెట్, సెట్ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా రామకృష్ణ నియామకం

నవతెలంగాణ-చిట్యాల:



చిట్యాల ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో గా రామకృష్ణను నియామకం చేశారు. పర్మినెంట్ గా ఉన్న ఎంపీడీవో జయశ్రీ రెండు నెలలు లీవ్ పై వెళ్లగా మండలంలో ఎంపీఓ గా పనిచేస్తున్న రామకృష్ణకు రెండు నెలలు జిల్లా అభివృద్ధి అధికారులు ఎంపీడీవోగా రామకీష్ణకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈమెరకు సోమవారం ఆయన ఇన్‌ఛార్జ్ మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మల్హర్ రావు



కాటారం నుంచి భూపాలపల్లికి ద్విచక్ర వాహ నంపై వెళుతున్న ఇద్దరు యువకులను వెనుకవైపు గుర్తు తెలియని లారీ కమలపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణం చేస్తున్న మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన రామిడి సాయి, కామ మహేష్ అనే ఇద్దరు యువకుల కాళ్లకు తీవ్ర గాయలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల పూర్తి కథనం ప్రకారం యువకులు ఇద్దరు జిల్లా కేంద్రంలో పని నిమిత్తం బైక్ పై వెళుతుంటే అతి వేగంతో లారీ ఢీకొట్టడంతో యువకులకు తీవ్రమైన గాయాలు కావడంతో చికిత్స కోసం వరంగల్ తరలించినట్లుగా పేర్కొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా ఆకుల రవీందర్ ఎన్నిక

నవతెలంగాణ చిట్యాల:



మండల కేంద్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా ఆకుల రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. మున్నూరుకాపు సంఘం సమావేశాన్ని మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మున్నురుకాపు సంఘం గౌరవ అధ్యక్షులుగా అల్లం రవీందర్, నూతన కమిటి అధ్యక్షులుగా ఆకుల. రవీందర్‌ను, ఉపాధ్యక్షులుగా ర్యాకం రవీందర్, ఆకుల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా: అల్లం తిరుపతి, కోశాధికారిగా ఆకుల. హరిష్, కార్యదర్శులుగా: సాధుల రవీందర్, కోడెల అశోక్, గాజే రవిందర్, ప్రచార కార్యదర్శి:గా ఆకుల రాజు, కార్యవర్గ సభ్యులుగా ఆకుల సాంబయ్య, కోడెల. నరేష్, సాదుల రాజు, కోడెల మహేష్ ముఖ్య సలహాదారులుగా కోడెల. రాయమల్లు, శేరి రవీందర్, ఆకుల ఐలయ్య, కోడెల, రవీందర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

గానుగుపహాడ్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలం గానుగుపహాడ్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఈ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన సంబంధిత అధికారులతో, కాంట్రాక్టర్ తో మాట్లాడిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే ఈరోజు ఈపరిస్థితి ఏర్పడిందన్నారు. శరవేగంగా పనులు పూర్తి చేసి బ్రిడ్జిను నిర్మించాలని ఆయన అధికారులను, కాంట్రాక్టర్ ను కోరారు. అలాగే జనగామ జిల్లాలో వర్షం వలన ఇబ్బందిగా ఉన్నరోడ్లు, రవాణా వ్యవస్థకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసిందిగా, లోతట్టు ప్రజలకు సహాయం అందించాలని కోరారు.

సద్దుమణిగిన జెండా గద్దె వివాదం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



మండలంలోని రాఘవాపూర్‌లో ఇటీవల గ్రామంలో కొందరు వ్యక్తులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జెండా గద్దెను దళిత నాయకులకు ఎలాంటి సమాచారం లేకుండానే తొలగించడాన్ని నిరసించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లోసైతం ఫిర్యాదు చేశారు. పోలీసుల చొరవతో గ్రామస్థులందరూ ఏకా భిప్రాయంతో సమస్యను పరిష్కరించాలని సూచించారు. కాగా సోమవారం గ్రామ పెద్దలతో చర్చించి జెండా గద్దెను తొలగించిన చోటే తిరిగి ఏర్పాటు చేసేందుకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు గ్రామ దళిత నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సూరం నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఐతే మల్లేష్, సింగపురం జగన్, గుర్రపు యాదగిరి, కాసాని బొందయ్య, మేడ ఉప్పలయ్య, ఏడెల్లి ఐలయ్య, ఏడెల్లి శివ, సింగపురం ఉదయ్ కుమార్, సింగపురం హరిబాబు, సింగపురం రాము, సింగపురం చంటి, తోకల హరీష్, గాదెపాక సందీప్, గుర్రపు శ్యామ్ సుందర్, మేడ తరుణ్, ఎడ్ల సుభాష్, ఎడ్ల సంతోష్, ఏడెల్లి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ

నవతెలంగాణ-నర్మెట్ట



జనగామ ఎసిపి పార్థసారథి నర్మట పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో కేసు ఫైల్లు, రికార్డ్స్ తనిఖీ చేసి సిబ్బంది కి పోలీస్ స్టేషన్ వచ్చిన ఫిర్యాదు దారుతో ఫ్రెండ్లీగా ఉండాలని పలు సూచనలు చేసిన అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నగేష్, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు హాజరు కాని వైద్యులను సస్పెండ్ చేయాలి

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- పది రోజుల్లో ఆసుపత్రిలో పూర్తిస్థాయి మార్పులు రావాలి
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష



నవతెలంగాణ-పాలకుర్తి

సీజనల్ వ్యాధులను నివారించడంలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధులకు హాజరు కని వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వైద్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిహెచ్‌సీ వైద్యునిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు విధుల్లో చేరి ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో తక్షణమే సస్పెండ్ చేయాలని కలెక్టర్ వైద్య విధాన పరిషత్ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీజనల్ వ్యాధుల నివారణ పట్ల వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నర్వహణలో నిర్లక్ష్యం చేసే వైద్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుత్రికి వచ్చే రోగులకు ఎప్పటికప్పుడు రక్త నమూనాలు సేకరించి వివరాలు అందజేయాలని సూచించారు. పూర్తిస్థాయి వైద్యులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని, కార్పొరేట్ వైద్యానికి ధీటుగా వైద్య సేవలు అందించినప్పుడే పేదలను ఆదుకున్న వారమవుతామని తెలిపారు. పది రోజుల్లో ఆసుపత్రి వైద్యులతో పాటు సిబ్బందిలో పూర్తిస్థాయి మార్పు రావాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను 10 రోజుల్లోగా శుభ్రంగా ఉంచాలని సిహెచ్సి సూపర్వైజర్ ను ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కోసమే సిబ్బందిని నియమించామని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

ఆసుపత్రిలో మెరుగైన వైద్యం గురించి రోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు భోజనం తక్షణమే అందించాలని ఆదేశించారు. పీహెచ్సీ, సిహెచ్సి పరిధిలో పూర్తిస్థాయి వివరాలను అందజే యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి వసంత, జిల్లా వైద్య అధికారి రవీందర్, తహసిల్దార్ పి శ్రీనివాస్, ఎం పీడీవో ఏ.రాములు, వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, ఆసుపత్రి సిబ్బందిపాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు త్వరితగతిన చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సీ జనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సరస్వతి, ఆర్ఐ శ్రీనివాస్, బాపునాయక్‌లు పాల్గొన్నారు.

చెరువుల మత్తడికి మరమ్మతు చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం వెంకటాద్రిపేట గ్రామ చెరువుల మత్తడికి తక్షణమే మరమ్మత్తు చేయాలని మాజీ ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ అన్నారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి చెరువు మత్తడి ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది రెండు తూములకు మరమ్మత్తు చేయాలని రైతులు కోరితే, మరమ్మతులను ఇరిగేషన్ అధికారులు ద్వారా మంజూరు కాంట్రాక్టర్ పనులు నాసిరకంగా పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కురిస్తున్న వర్షాలకు మత్తడి తూము లీకేజీతో నీరు కిందికి రావడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా చెరువు పూర్తిస్థాయిలో నిండలేదు కాబట్టి కావున తూము పనులను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. లేనిపక్షంలో ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతులు తోకల వెంకట్ రెడ్డి, గోపు సంపత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కందుల రఘుపతి, రమేష్ రెడ్డి బిక్షపతి పాల్గొన్నారు.

జిల్లాలో తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-జనగామ



జిల్లాలో ప్రభలుతున్న విష జ్వరాల పై తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న వైరల్ ఫీవర్లను దృష్టిలో పెట్టుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా ప్రధాన హాస్పటల్లో రక్త, మూత్ర పరీక్షల రిపోర్ట్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారన్నారు. టెస్టు రిపోర్టులు వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దోమ తెరలు ప్రతి కుటుంబానికి పంపిణీ చేయాలి అన్నారు. లింఘలఘనపురం పటేల్గూడెం గ్రామ పంచాయతీ కచం కష్ణమూర్తి నగర్ కాలనీలో, జనగామ పట్టణం చాకలి ఐలమ్మ నగర్ కాలనీలో, బచ్చనపేట్ మల్లు

వడ్లకొండ రోడ్డు పునరుద్ధరణ పనులను తక్షణమే చేపట్టాలి



నవతెలంగాణ-జనగామ

జనగామ-హుస్నాబాద్ రూట్ లోని వడ్లకొండ రోడ్డు బ్రిడ్జి పునరుద్ధరణ పనులను తక్షణమే చేపట్టాలి అనే జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ ఆదేశించారు. శనివారం రాత్రి నుంచి భారీ, అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జనగామ జిల్లాలో జోరు వాన కురిసింది. ఈ క్రమంలో జనగామ మండలంలోని వడ్లకొండ రోడ్డు వరద ఉధతి ధాటికి కొట్టుకుపోగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ నేపథ్యంలో తక్షణమే ఈ రోడ్డు పునరుద్ధరణ పనులను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల నుంచి కుందారం వైపు వెళ్లే వంతెన వద్ద గల రోడ్డు, కల్వర్టు వరద మూలాన కొట్టుకుపోగా, వాటి మరమ్మతుల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పాలకుర్తి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేషెంట్, స్టాఫ్ రిజిస్టర్లను తనిఖీ చేసి, రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సరిపడా ఔషధ నిల్వలను ఉంచుకోవాలని, నిత్యం రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం పాలకుర్తిలోని కేజీబీవీ వసతి గహాన్ని, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలను సందర్శించి, పర్యవేక్షించారు.

రోగులకు మెరుగైన చికిత్స, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

ఈ సందర్భంగా వసతి గహంలో కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించాలని, విద్యార్థులకు ప్రతిరోజూ ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అనంతరం పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గహాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గహంలోని వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం ఘన్‌పూర్(స్టేషన్)లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులు సరిగ్గా అందుబాటులో లేనందున అగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. అదే విధంగా భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ



పంచాయతీలలో నేటి నుంచి వారంరోజుల పాటు డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టాలని మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం నుంచి జిల్లాలో వర్షం కాస్త తగ్గుముఖం పట్టడంతో అన్ని మండలాలు, గ్రామాల్లో పరిశుభ్రతా చర్యలు పక్కాగా అమలు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, తదితర విష జ్వరాల బారిన పడకుండా అన్ని గ్రామ పంచాయతీలలో, మునిసిపల్ వార్డులలో శానిటేషన్ పనుల్లో భాగంగా మురుగు కాల్వలను శుభ్రం చేయాలని, కాలనీలలో వర్షపు నీటి నిల్వలను మురుగు కాల్వలకు మళ్ళించాలని, వర్షం ధాటికి రోడ్లపైకి చేరిన చెత్తను తొలగించాలని, ఫాగ్గింగ్, బ్లీచింగ్ చేయాలని సూచించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుకరెడ్డి



నవతెలంగాణ-జనగామ

అమరులయాదిలో జనగామ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 17 వరకు నిర్వహించు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమరజీవి వడ్లకొండ నరహరి స్థూపం వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో దొరలు భూస్వాములు వద్ద అక్రమంగా ఉన్న భూములు 10 లక్షల ఎకరాలను గుంజి పేదలకు పంచారన్నారు. అలాగే 4000 మంది ఈపోరాటంలో అమరులైన వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సీపీఐ (ఎం) జనగామ జిల్లా కమిటీ నిరంతరం ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేస్తూ ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. సీపీఐ (ఎం) పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 6న ప్రారంభ సూచిక గా అన్నిగ్రామాల్లో జండా ఆవిష్కరణ చేయాలని కోరారు. అదేవిధంగా అమరులను తలచుకుంటూ ర్యాలీలు సభలు నిర్వహించాలన్నారు. అలాగే సెప్టెంబర్ 10న జిల్లా వ్యాప్తంగా వీరనారి ఐలమ్మ వర్ధంతిసభలు నిర్వహించాలన్నారు.

జనగామ, కడవెండి, పాలకుర్తి, ఇప్పగూడెం, మరిగడి, జఫర్‌గడ్ మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అమరుల యాదిలో సౌర్య యాత్ర సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రంలో ముగింపు సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రైతాంగ నాయకులు ఎంపీ అమరారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సాయుధ పోరాట కార్యక్రమాలకు సహకరించి జయప్రదం చేయాలని చరిత్రను వక్రీకరించే బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బోడ నరేందర్, పోత్కనూరి ఉపేందర్, మాజీ సర్పంచ్ మీటాయనాయక్, నాయకులు బాల్నేవెంకట మల్లయ్య, కే.లింగం, ఎస్.ప్రశాంత్, మద్దోజ్ రామసక్కం, మహేశ్వరం సత్తయ్య, ఏశపోయిన సత్తయ్య, నామల శంకరయ్య, కొమురయ్య, బొట్టు సారయ్య, ఉప్పలయ్య, మైసయ్యలు పాల్గొన్నారు.

4న దివ్యాంగ ఉపకరణాల లబ్ధిదారుల ఎంపిక

- జిల్లా సంక్షేమ శాఖ అధికారి జెట్టి జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ ఆదేశానుసారం మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆలింకో, హైదరాబాద్ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఉపకార ణాల లబ్ధిదారుల ఎంపిక, నమోదు శిబిరాన్ని ఈ నెల 4,5,6 తేదీలలో జిల్లా లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జెట్టి జయంతి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 4న పాలకుర్తిలోని రైతు వేదిక వద్ద, 5న స్టేషన్ ఘన్పూర్ లోని రైతు వేదిక వద్ద, 6న కలెక్టరేట్లోని రూమ్ నెంబర్6 లో ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాటరీ ట్రై సైకిల్, మూడు చక్రాల రిక్షా, సాదారణ వీల్ చైర్, సంకక్రలు, చేతి కర్రలు, హియరింగ్ ఎడ్స్, స్మార్ట్ కెన్ డివైసెస్, టీఎల్ఎం కిట్స్, మరియు 4జి స్మార్ట్ ఫోన్లు కొరకు 4 నాటి పాలకుర్తి శిబిరానికి పాలకుర్తి, దేవరుప్పుల, కొండకండ్ల మండలాల దివ్యంగులు, సెప్టెంబర్ 5 నాటి స్టేషన్ ఘనపూర్‌లోని శిబిరానికి స్టేషన్ ఘనపూర్, జవర్గఢ్, చిల్పూర్, రఘునాథ్ పల్లి మండలాల దివ్యంగులు, 6 నాటి శిబిరానికి రూమ్ నెంబర్ 6, సమీకత జిల్లా కార్యాలయాల సముదాయము, సూర్యాపేట రోడ్డు జనగామ శిబిరానికి జనగాం రూరల్, జనగామ మునిసిపాల్టీ, లింగాలఘనపూర్, తరిగొప్పుల నర్మెట్ట, బచ్చన్నపేట మండలాల దివ్యంగులు హాజరు కావాలని కోరారు.

ఈ ఎంపిక, నమోదు శిబిరానికి అర్హులైన దివ్యాంగులు ఈ క్రింది ధ్రువ పాత్రలతో శిబిరానికి హాజరు కావాలని, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (3), సదరం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రము/రేషన్ కార్డు, ఆధార్ కార్డు, యూడీఐడీ కార్డు ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రతి దివ్యాంగులు వినియోగించుకోవాలని కోరారు. గత ఐదేళ్లలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా లబ్ది పొందిన దివ్యాంగులు అర్హులు కారని, ఈ శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులను గుర్తించడానికి మాత్రమే జరుగుతుందని, గుర్తించిన అర్హులకు మరొక శిబిరం ద్వారా ముందుగా తెలిపి ఉపకరణాల పంపిణీ చేస్తామని జయంతి తెలిపారు.

విద్యార్థినీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : కలెక్టర్





- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- విద్యార్థినీలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- గురుకుల పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- విద్యార్థినీలతో భోజనం చేసిన కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాల చదివే విద్యార్థినీలకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో గల కేజీబీవీ, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, మండలంలోని గూడూరులో గల గిరిజన గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి భోజనాన్ని, సామాగ్రిని పరిశీలించారు. భోజనం ఎట్ల విద్యార్థినీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో అందించే భోజనం విద్యార్థినీల ఎదుగుదలకు దోహదపడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి విద్యలో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని సీజనల్ వ్యాధులను నివారించుకోవాలని సూచించారు. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు అందిస్తున్న భోజనం పట్ల అసంతప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినీలకు కోడిగుడ్లు ఎందుకు అందించడం లేదని సిబ్బందిని ప్రశ్నించారు. కూరగాయల్లో నాణ్యత లోపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కూరగాయలు అందించే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించాలని తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో అకౌంటెంట్గా పని చేస్తున్న సిబ్బందికి షకాజ్ నోటీస్ అందించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలను తనిఖీచేసి లోపాలను గుర్తించాలని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలల జిల్లా అధికారిని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినీలను భోజనం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ భోజన తయారీలో మరింత మార్పు రావాలని సూచించారు. పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న సహస్ర హాస్టల్లో ఉండబుద్ధి కావడంలేదని కలెక్టర్‌కు వివరించడంతో కలెక్టర్ చిన్నారి సహస్రకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివితే భవిష్యత్తు ఉంటుందని, చిన్నారులతో మమేకం కావాలని సూచించారు. గూడూరు ల గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు. గురుకుల పాఠశాలల నాణ్యమైన భోజనం అందించినప్పుడే విద్యార్థినీలు విద్యపై దృష్టిపెడతారని ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి వసంత, తహశీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో ఏ.రాములు, విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ఆర్ఐ రాకేష్‌తో, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల గైర్హాజరుపై కలెక్టర్ అసహనం

స్టేషన్‌ఘన్‌పూర్ : ప్రభుత్వ ఆసుపత్రిల్లో రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని సామాజిక ఉన్నతశ్రేణి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుల హాజరు పట్టికను పరిశీలించారు. డ్యూటీ వైద్యుడితో పాటు, అందుబాటులో లేని వైద్యుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో లేని షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉన్నత వైద్యాధికారిని ఆదేశించారు. అసలే సీజనల్ వ్యాధులు విపరీతంగా ప్రబలుతున్న తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేక, నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని మందలించారు. సమయపాలన పాటించాలని లేనిచో ఉపేక్షించేది లేదని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, డాక్టర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నర్మెట్ట

కస్తూర్బా హాస్టల్ ఆకస్మికంగా జనగామ ఆడిషన్ కలెక్టర్ రోహిత్ సింగ్, సోమవారం తనిఖీ చేశారు. హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు అనంతరం. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరీక్షించగా ఉడికి ఉడకని అన్నంతో



విద్యార్థులకు ఎలా అందిస్తున్నారని హాస్టల్ ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. అనంతరం వంటగదిని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఆర్ఐ సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజ స్థాపనే జనవిజ్ఞాన వేదిక లక్ష్యం

- జీవీవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్

నవతెలంగాణ-జనగామ



ప్రజలలో ఉన్న మూఢ విశ్వాసాలను నిర్మూలించడానికి ,విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞాన అభివృద్ధికి జన విజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తున్నదని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ అన్నారు. జనగామ జిల్లా జేవివి 5వ జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు మర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనాథ్ మాట్లాడుతూ సాంకేతికత పెరుగుతున్న ప్రపంచంలో మన దేశం అభివద్ధి సాధించాలంటే శాస్త్రీయ విజ్ఞానంతో ముందుకువెళ్లాలి అన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ భావజాలాన్ని పెంచడంతో పాటు ప్రజలలో ఉన్న మూఢ విశ్వాసాలను పారద్రోలాడానికి నిరంతరం జేవివి కషి చేస్తున్నదని అన్నారు.

జేవీవీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక...

ఈ మహాసభలో జన విజ్ఞాన వేదిక నూతన జిల్లా కమిటీ ని రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నుకున్నారు. జేవివి జనగామ జిల్లా నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గోపాల్ రెడ్డి, డాక్టర్ మనస్విని, సాంబరాజు యాదగిరి, అధ్యక్షులుగా బి.రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏ ఉమాదేవి, కోశాధికారిగా ఎం.లక్ష్మణ్, జి.ఉపాధ్యక్షులుగా పి చంద్రశేఖర రావు, కేఎల్ మర్రెడ్డి, డి.సత్యప్రకాష్, పి శోభన్ బాబు, కార్యదర్శులుగా శోభన్ రెడ్డి, శ్రావణ్, సత్తయ్య యాదగిరి, నీలకంఠం, కృష్ణ, వివిధ విభాగాలకు బాధ్యులుగా కనకయ్య, నీరజ, శ్రీనివాస చారి, శ్రీనివాస రావు, సరస్వతి, లలిత, రవీందర్ లను ఎన్నుకున్నారు.

విద్యుత్ సిబ్బందిని అభినందించిన ఎస్ఈ

నవతెలంగాణ-పాలకుర్తి

గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వరద ఉధతికి విద్యుత్ తీగలు తెగడంతో ధైర్యసహసాలతో వరదలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ పునరుద్ధరణ పనులు చేసిన విద్యుత్తు సిబ్బందిని ఎన్పీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్ సోమవారం శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా ప్రజలకు నిరంతర విద్యుత్తు అందించేందుకు విద్యుత్ సిబ్బంది మరింత పట్టుదలతో పనిచేయాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రజలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది ధైర్య సాహసాలను ఆయన అభినందించారు.





ఆకస్మికంగా పర్యటించిన మంత్రి సీతక్క

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మురళీనాయక్‌కు ఆదేశాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వరద ఉధృతికి ఇళ్లలోకి నీరు చేరడం, రోడ్ల వెంబడి ఉన్న షాపులలో నీరు చేరి వస్తువులన్ని పాడైన దశ్యాలను ప్రత్యక్షంగా మంత్రి సీతక్క చూశారు. అంతేకాకుండా కొన్ని కాలనీలు నీట మునిగి ఉన్న విషయాన్ని తెలుసుకొని, కేసముద్రం లోని ఎన్టీఆర్‌నగర్, సంతోష్ నగర్, తదితర ప్రాంతాలను, పరిశీలించి, బాధితులు వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, భూక్య అనూష, కాలానికి చెందిన మహిళలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఈ ముంపు ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్‌ను ఆదేశించారు. ఆకస్మిక పర్యటన లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, వారితో పాటు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) డేవిడ్, తహసీల్దార్ దామోదర్, కె.చంద్రం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి, బండారు దయాకర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి , కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ కుమార్, చిలువేరు సమ్మయ్య గౌడ్, తరాల వీరేష్ మాజీ సర్పంచ్ భట్టు శ్రీనివాస్, తాజోద్దీన్ అయూఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



గత మూడు రోజులుగా భారీ వర్షాల నేపథ్యంలో తొర్రూర్ మండలం నాంచారిమడూరు గ్రామంలో పర్యటించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి గ్రామానికి చెందిన వంగల మల్లారెడ్డి బొప్పాయి తోట మొత్తం పూర్తిగా నేలమట్టం కాగా పంట నష్టాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుకు న్యాయం చేస్తామని తెలిపారు అనంతరం అదే గ్రామానికి సంబందించిన చెరువు మత్తడిని పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, గ్రామానికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాయకులు ప్రజలను కాపాడుకోవాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

చిన్న నర్సయ్య భౌతికదేహానికి నివాళి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలం లోని వెంకటాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన గుండాల చిన్న నర్సయ్య భారి వర్షాల నేపథ్యంలో వరద ఉధృతిలో రెండు రోజుల క్రితం కొట్టుకపోయి మృతి చెందగా సోమవారం భౌతిక దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ఎవరు బయటకు రావద్దని, యోజకవర్గ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మీమీ గ్రామాలలో ప్రజలకు సహాయసహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ లింగన్నగౌడ్. పార్టీ సీనియర్ నాయకులు, మండల ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, ఉన్నారు..

నేడు మరిపెడకు సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ -మరిపెడ

అతి భారీ వర్షాల కారణంగా అతలాకుతలం అయిన మహబూబాబాద్ జిల్లాను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నట్లు అధికారి వర్గాలు వెల్లండించాయి. ఈనేపథ్యంలోనే మాబూబాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా వరదల కారణంగా మరిపెడ పురుషోత్తయగూడెం ప్రధాన రహదారిని సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్‌లు పరిశీలించారు. అనంతరం నేషనల్ హైవే అధికారులతో చర్చించారు. ఖమ్మం పర్యటన ముగించుకుని అనంతరం మహబూబాబాద్ జిల్లాకు సీఎం రానున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రైల్వే స్టేషన్ల మరమ్మత్తులను పరిశీలించిన డీఆర్ఎం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

:కేసముద్రం మండల లోని తాళ్ల పూసల పల్లి, ఇంటికన్నె రైల్వే స్టేషన్ ల సమీపంలో భారీ వర్షానికి దెబ్బతిన్నరైలు పట్టాల మరమ్మత్తు పనులను డీఆర్ఎం అరుణ్ కుమార్ జైన్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ రెండు స్టేషనులకు ఎక్కువ సిబ్బంది , మిషనరీ ఉపయోగించి త్వరలో రైలు రాకపోకలకు అనుకూలంగా చేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట జీఆర్‌పీఎఫ్ సిబ్బంది రైల్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిరాశ్రయులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు



తోరూర్ పట్టణ కేంద్రంలో అకాల వర్షాలకు ఇల్లు కూలి నిరాశ్రులైనటువంటి మారుపెల్లి శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సీపీఐ(ఎం)మండల కార్యదర్శి ఎండి యాకూబ్ తో కలిసి ఇల్లు కూలిన కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం పునావాసం కల్పించి, అన్ని విధాలుగా ఆదుకోవాలని, అదేవిధంగా మండలంలో నష్టపోయినటువంటి వారిని, అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని కూడా ప్రభుత్వం అంచనా వేసి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వలన ప్రజలు, రైతులు నష్టపోయి ఉన్నారని అధికారులు క్షేత్రస్థాయిలో నష్టపరిహారాన్ని అంచనా వేసి అధికారులు తక్షణ సహాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారి విజ్ఞప్తి చేశారు.

వరదనష్టంపై అధికారులతో ఎమ్మెల్యే కోరం సమీక్ష సమావేశం

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలో గత మూడు రోజులుగా అల్పపీడనం కారణంగా విస్తారంగా భారీ వర్షాలు పడడంతో వాగులు, వంకలు పరివాహక ప్రాంతంలో మండలంలో భారీగా పంట, రోడ్లు, విద్యుత్ నష్టం పై సోమవారం స్థానిక సొసైటి కార్యాలయంలో అధికారులతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ, రెవిన్యూ, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, విద్యుత్, మండల ఎంపిడిఓ, అధికారులతో సమీక్షలు నిర్వహించి ఏమేరకు నష్టం జరింగిందో వెంటనే శాఖల వారిగా తగు నివేధికలు తయారు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ బి.విజయ, ఇంచార్జీ ఎంపిడిఓ దైవాధీనం, ఎంపిఓ చంద్రమోహన్ స్వామి, వ్యవసాయ అధికారి రాంజీ, మత్స్య శాఖ ఏడిఏ వీరన్న, పిఆర్ డిఈ వాసు, ఐబి ఏఇ శ్రీకాంత్, సీఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

దు:ఖసాగరంలో.. వరద బాధితులు..







మహబూబాబాద్ జిల్లాలో 46సెం.మీ వర్షపాతం

పొంగిన ఆకేరు, మున్నేరు, పాలేరు నదులు

ముంపునకు గురైన పరీవాహక గ్రామాలు, తండాలు

వందల సంఖ్యలో పశువులు మృతి

కట్టుబట్టలతో సురక్షిత ప్రాంతాలకు తరలిన ప్రజలు

పురుషోత్తమయగూడెం వద్ద వాగులో కొట్టుకుపోయిన తండ్రి కుమార్తెలు

వేల ఎకరాల్లో పంట నష్టం

నేడు మహబూబాబాద్ కు సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో మానుకోట జిల్లాకు గండం ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే సుమారు 46 సెం.మీ వర్షపాతం నమోదైందని అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో జిల్లాలో ప్రవహిస్తున్న నదులకు వరద పెరిగింది. ఇదే క్రమంలో ఏకధాటిగా శనివారం రాత్రి 7 గంటల నుంచి ఆదివారం ఉదయం 9గంటల వరకు సుమారు 15గంటల పాటు కురిసిన అతి భారీ వర్షానికి దాదాపు జిల్లాలోని 152 చెరువు కట్టలు ధ్వంసమైయ్యాయి. దీంతో సదరు చెరువుల్లోని నీరు సమీప వాగుల్లోకి నీరు వెల్లడంతో వరద ఉధతి పెరిగి ఒక్క ఆకేరు వాగు మరిపెడ మండలంలో సుమారు రెండు వైపులా కి.మీ విస్తరించి రాత్రంతా ప్రవహించింది. దీంతో పరీవాహకంలో ఉన్న గ్రామాలు తండా ముంపునకు గురైయ్యాయి. రాత్రి విపత్తు ఊహించని ఆయా గ్రామాల ప్రజలు నీరు ఇళ్లలోకి వస్తుండటం గమనించి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. అయితే ఒకరోజు తర్వాత ఆకేరు శాంతించిన తర్వాత ఇండ్లకు వస్తే సర్వం కొల్పోయిన దశ్యాలే తారసపడ్డాయి.

కదిలిస్తే కన్నీళ్లే..!

తెల్లవారు జామున వచ్చిన ఈ ఉపద్రవంను ఊహించని ప్రజలు ప్రాణాలు అరచేత పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. సుమారు 12గంటల తర్వాత ఇళ్లకు చేరగా బురద, ఒండు, గృహోపకరణాలు ధ్వంసమై, కనీసం తినడానికి, తాగడానికి కూడా ఎలాంటి అవకాశం లేకుండా వరద చేసిందని వాపోయారు. వరద ప్రభావిత గ్రామాల్లో వందల సంఖ్యలో పశువులు మత్యువాత పడ్డాయి. అదే విధంగా పంట చేలల్లో ఇసుక మేటలు వేయటంతో రైతులకు సాగు పెను సవాల్ గా మారింది. రెండు రోజుల పాటు జలదిగ్బంధంలోనే ఉన్న గ్రామాల్లో కనీసం తాగునీరు కూడా లేని పరిస్థితి.

పూర్తిగా దెబ్బతిన్న విద్యుత్, రోడ్లు..

భారీ వర్షాలకు చెరువుల కట్టలు, వాగులు పొంగి ప్రవహించటంతో డోర్నకల్ నియోజవకర్గంలో దాదాపుగా విద్యుత్, రోడ్డు వ్యవస్థలు దెబ్బతిన్నాయి. వాటి పునరుద్దరణకే సుమారు 100కోట్లు వరకు పట్టే అవకాశమున్నట్లు అనుభజ్ఞులు తెలుపుతున్నారు. అనుకోని ఈ విపత్తుతో డోర్నకల్ నియోజకవర్గంలోని జాతీయ రహదారులు దెబ్బతిన్నాయి. మరిపెడ మండలంలోని పీఎస్ గూడెం వంతెన, చిన్నగూడుర్ ఉగ్గంపల్లి వంతెన, ధర్మారం హైదర్యాయిపేట వంతెన, ముల్కలపల్లి వంతెన కరకట్టలు తెగి అన్ని వైపులా రోడ్డు మార్గం మూసుకుపోయింది.

ఇసుకమేటలు వేసిన పంటలు..

జలవిలయంతో నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లుగా తెలుస్తోంది. చాలా వరకు పొలాలు, చేలల్లో ఇసుక మేటలు వేయటంతో రెండు పంటలకు సాగు ప్రశ్నార్థకంగా మారింది. అంతే కాకుండా అతి భారీ వర్షానికి జిల్లాలో వేసిన మిర్చి పంట పూర్తిగా దెబ్బతిన్నది. వర్షం తగ్గాకా పూర్తి స్థాయిలో పంట నష్టం అంచనా వేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మరిపెడ మండలంలో దాదాపుగా 5289ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయఅధికారి వీరాసింగ్ తెలిపారు. ఉల్లేపల్లి, బీచ్ రాజ్ పల్లి, పురుషోత్తమయాగూడెం, ఎడ్జెర్ల, వీరారం, రాంపురం, తానంచర్ల, ధర్మారం, భూక్యతండా, అబ్బాయిపాలెం, తదితర గ్రామాల్లో అత్యధికంగా పంట నష్టం జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

ఆకేరువాగులో కొట్టుకుపోయిన తండ్రి కుమార్తెలు..

మహబూబాబాద్ జిల్లా పురుషోత్తమయిగూడెం వద్ద ఆకేరు వాగులో కొట్టుకపోయిన కారు ఆచూకీ లభ్యమైంది. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గేట్‌కాపల్లి గంగారం తండాకి చెందిన తండ్రి, కుమార్తె మోతీలాల్, అశ్విని హైదరాబాద్‌కి బయలుదేరారు. పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగు ఉద్ధతంగా ప్రవహిస్తుండడంతో అదుపుతప్పి వారు ప్రయాణిస్తున్న కారు వాగులో కొట్టుకుపోయింది. అశ్విని మతదేహం ఓ రైతుతోటలో లభ్యమైంది. తండ్రి మోతిలాల్ మతదేహం సోమవారం పోలీసులు కనుగొన్నారు.

అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

వరద ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన మంత్రి సీతక్క

భారీ వర్షాల కారణంగా జిల్లాలో పరిస్థితులను సమీక్షించడం కోసం ఆదివారం రాత్రి జిల్లా కేంద్రానికి హుటాహుటిన చేరుకున్న మంత్రి సీతక్క కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి సుదీర్ఘమైన సమావేశం నిర్వహించి అధికారులకు నష్ట నివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు, సలహాలు జారీ చేశారు. సోమవారం ఆమె జిల్లాలోనీ పురుషోత్తమ గూడెం, సీతారాం తండా , ప్రాంతాలలో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులకు మనోధైర్యాన్ని అందించారు. జిల్లాలో సామాన్య ప్రజలకు, రైతులకు వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు,వాగులు, ప్రమాద స్థాయిలో ఉండడంవల్ల ప్రజలు అటువైపు వెళ్ళకుండా పోలీస్ సిబ్బంది చూడాలని సూచించారు. సామాన్య ప్రజలకు నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం, గొల్లపల్లి ప్రమాద సంఘటన, సంఘటనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాణనష్టం, ఆస్తినష్టం, జరుగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా అధికారులను అలర్ట్ చేయాలన్నారు. నిరంతరాయంగా, పగలు రాత్రి ప్రజలకు సమాచారం చేరవేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా లెవల్, మండల లెవల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్, ఎంపి డిఓ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతీ మండల కేంద్రాల, గ్రామాలలో విద్యుత్, రవాణా, రోడ్డు,ఆస్తి,ప్రాణ నష్టం, పశు నష్టం, పరిస్థితుల పై అధికారులు అలర్ట్ గా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లా స్థాయిలో 5 మెన్ కమిటీ వేసి విపత్తు జరిగినపుడు తీసుకోవాల్సిన చర్యలకై కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. డ్రికింగ్ వాటర్, పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి, అందరూ అలర్ట్ గా ఉండి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాత్రి జిల్లా కేంద్రంలోనే బస చేసి సోమవారం రోజు భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పురుషోత్తమాయగూడెం, సీతారాం తండా గ్రామాలలోని రోడ్లను, పునరావవాస కేంద్రాలకు తరలించాలని అదేవిధంగా ప్రజలెవారు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని బంధం చెరువు, తదితర ప్రాంతాలను, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, తో కలిసి ఆమె పరిశీలించి దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, జనజీవనం స్తంబించకుండా ప్రత్యామ్నాయ దారులలో ప్రజలకు ఇబ్బందులు కలుగాకుండా చర్యలు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి నష్టపరిహారం అంచనాలను పూర్తిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రైతులకుకి భరోసా కల్పించారు. సీతారాం తండా వరద ప్రభావిత,బాధితులను పరామర్శించి, గ్రామంలోని ప్రాంతాలను, పరిశీలించి, వారికి మనోధైర్యమిచ్చారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని, వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

అధికారులు సేవా ధృక్పథంతో ప్రజలకు సేవలందించాలి

అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో ప్రాణ,ఆస్తి పశు, నష్టం భారీగా తగ్గిందని ఉద్యోగుల సేవలు మరువలేనివి అని మరింత ఉత్సాహంతో స పనిచేయాలి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫర, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ సీతక్క అన్నారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో పరిస్థితులను సమీక్షించడం కోసం జిల్లా కేంద్రానికి హుటాహుటిన చేరుకున్న మంత్రి సీతక్క కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి సుదీర్ఘమైన సమావేశం నిర్వహించి అధికారులకు నష్ట నివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు, సలహాలు జారీ చేశారు. ఆదివారం రాత్రి నుండి ఈరోజు సెప్టెంబర్ 2 సాయంత్రం, వరకు జిల్లాలోనీ పురుషోత్తమగూడెం, సీతారాం తండా, తాళ్లపూసపల్లి, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, రావిరాల, ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎస్పీ సుధీరు రామ్నాథ్ కేక అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులకు మనోధైర్యాన్ని అందించారు. జిల్లా లెవల్, మండల లెవల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.ఈ సందర్భంగా మండల తహశీల్దార్, ఎంపి డిఓ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతీ మండల కేంద్రాల, గ్రామాలలో విద్యుత్, రవాణా, రోడ్డు, ఆస్తి,ప్రాణ నష్టం, పశు నష్టం, పరిస్థితులపై అధికారులు అలర్ట్ గా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని బంధం చెరువు, తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్



కేకన్‌తో కలిసి పరిశీలించి దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, జనజీవనం స్తంభించకుండా ప్రత్యామ్నాయ దారులలో ప్రజలకు ఇబ్బందులు కలుగాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్, సంతోష్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి బాధితులు వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, పోలేపాక నాగరాజు, భూక్య అనూష, తదితరులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామంలో వరద ప్రభావిత,బాధితులను పరామర్శించి, గ్రామంలోని ప్రాంతాలను, పరిశీలించి, వారికి మనోధైర్యమిచ్చారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని, వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.



వరద బాధితులను ఆదుకుంటాం..

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

బాధితులకు నిత్యవసర సరుకుల అందజేత

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ

గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో డోర్నకల్ నియోజకవర్గంలో సుమారు రూ.1500కోట్ల నష్టం వాటిల్లిందని, వరద బాధితులను ఆదుకుంటామని ఇంతటి విపత్తు ఎన్నడు జరగలేదని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం ఆయన మరిపెడ మండలంలో ఆకేరు వరదతో నీట మునిగిన ఉల్లేపల్లి, భూక్యతండా, బీచ్‌రాజ్ పల్లి, పురుషోత్తమయగూడెం వంతెన, సీతారాంతండాను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. తక్షణ సాయం కింద ఆయా కుటుంబాలకు నిత్యవసర సరుకులు, కుటుంబానికి పదికిలోల బియ్యం మంచినీరు, పిల్లలకు, వృద్ధులకు పాలు, బ్రెడ్లు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో మానుకోట జిల్లాను విపత్తు ముంచెత్తిందన్నారు. శాఖల వారిగా రివ్యూలు నిర్వహించి నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపరిహారం అంచనా వేసి ప్రత్యేక నిధులు విడుదల చేసి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో నష్టంపై సర్వేలు చేయిస్తున్నామని, బాధిత గ్రామాలను, రైతులను అన్ని విధాలా ఆదుకుంటమని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్‌రెడ్డి, జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, నాయకులు షేక్ అఫ్జల్, కొంపెల్లి సురేందర్ రెడ్డి, అంబటి వీరభద్రం, తహసీల్దార్ సైదులు, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో పి.విజయ, ఎంపీవో సోమ్లానాయక్, తదితరులున్నారు.

ఇనుగుర్తి మండల సమస్యలను పరిష్కరిస్తాం

మంత్రి సీతక్క హామీ

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఆదివారం కురిసిన అకాల వర్షానికి మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లో మంత్రి సీతక్క పర్యటించారు. వర్షాలకు నష్టపోయిన ప్రజలను పరామర్శించారు. అనంతరం ఇనుగుర్తి మండల కేంద్రం మీదుగా మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వాహనాలు వెళుతుండగా స్థానిక మండల ప్రజలు వారిని గుర్తించి మండల సమస్యలు పరిష్కరించాలని వారికి వినతి పత్రం అందజేశారు. త్వరలో మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, రెగ్యులర్ తహసిల్దార్‌ను నియమిస్తామని మండల ప్రజలకు ఈసందర్భంగా హామీ ఇచ్చారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకుంటుంది

రైతులు ఎవరు కూడ ఆధైర్య పడవద్దు

ఏజెన్సీ గ్రామాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మంత్రి సీతక్క పర్యటన

నవతెలంగాణ-బయ్యారం:

అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకుంటుందని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని ఏజేన్సీ గ్రామాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మంత్రి సీతక్క పర్యటించారు. తొలుత మండల కేంద్రంలోని పాకాల యేరు ఉధృతిని పరిశీలించారు. అనంతరం మండలంలోని ఏజేన్సీ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..పంట నష్టపోయిన ప్రదేశానికి అధికారులు వెళ్ళి పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. ఎక్కడో కూర్చోని అధికారలు పంటనష్టం పై రిపోర్ట్ చేయవద్దని హెచ్చరించారు. వర్షాలకు బాగ దెబ్బతిన్న జిల్లాలు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాకు రూ.5 కోట్లు సీఎం కేటాయించారని తెలిపారు. నష్టపోయిన బాధితులు అందరిని కాంగ్రెస్ ప్రభుత్వం అదుకుంటుందని హామీ ఇచ్చారు. కూలిన ఇండ్లను, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. మహబూబాబాద్ జిల్లాలో నేడు(మంగళవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారని తెలిపారు. బాధితులు సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, సోసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ



జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, నాయకులు వేల్పుల శ్రీనివాస్, రాసమల్ల నాగేశ్వరరావు, సూరం సుధాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, పగడాల శ్రీనివాస్, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.